# కౌన్సిలింగ్

## ఎం. ఉమామహేశ్వరరావు



రాత్రి వాళ్లిద్దరూ గొడవపడ్డారు. అవును. నిజంగానే ఆ భార్యాభర్తలిద్దరూ రాత్రి తెల్లారేవరకూ, ఒకర్నొకళ్ళూ ఏవేవో అనుకుంటూ అరుచుకుంటూ, కీచులాడుకుంటూనే వున్నారు.

వాళ్లసలు నిద్రపోలేదు, సరికదా వాళ్ళ పోట్లాటవల్ల నాకు కంటిమీద కునుకే రాలేదు. ప్రక్క గదిలో నివశిస్తున్న ఆ కొత్త జంట, నిన్నటి వరకూ హాయిగా, ఆడుతూ పాడుతూ, పిక్నిక్‌లకూ, బీచ్‌లకూ, చెట్టా పట్టా వేసుకుని తిరిగేరు. మరా యిద్దరే యిలా ఒకర్నొకళ్ళు కస్సుబుస్సులాడుకుంటూ వున్నారని అనుకుంటేనే ఎంతో బాధగ వుంది నా మనస్సుకు.

సుఖానికి రెండే నోళ్ళంట. కాని బాధకో?...నాలుగు నోళ్ళండి.

అసలు మొన్నమొన్నటి వరకూ ప్రక్కపోర్షన్‌ని ఎవరికీ అద్దెకివ్వలేదు. అద్దెకు యివ్వమని చాలామంది వచ్చి అడిగినా యివ్వలేదు. అద్దెకుండే వాళ్ళు సరైనవాళ్ళు కాకుంటే బోల్డంత తలనొప్పి అని నా ఉద్దేశం. అయితే యిన్ని సంవత్సరాల నా పట్టుదల మొట్టమొదటి సారిగా సడలిపోయింది

ఆ అబ్బాయిని చూడగానే. అతను బుద్ధిమంతుడని పించింది. పైగా బాగా చదువుకున్నాడు. ఇక్కడే జి.ఇ.లో కంప్యూటర్ ఇంజినీర్‌గా చేస్తున్నాడు. అతని మాటల పొందిక వినయం, నాకు బాగా నచ్చేయి.

''నా పేరు నరేంద్ర. ఈమధ్యనే మేరేజి అయింది సార్! నా మిసెస్ కూడ పోస్టు గ్రాడ్యుయే షన్ చేసింది. ఇన్నాళ్ళు ఆఫీసు గెస్ట్‌హౌస్‌లో వుండే వాడిని. మరిప్పుడు నేను మేరీడ్ గాబట్టి, వేరే వుండాల్సి వచ్చింది. నావల్లగాని, నా ఫేమిలీ వల్ల గాని మీకెటువంటి నష్టం గాని, కష్టం గాని రానీయం. ప్లీజ్! కాదనకండి సర్... ఈ లొకాలి టీలో మీవంటి వాళ్ళ యింట్లో వుంటే మాకెంతో సేఫ్టీగా వుంటుంది.'' అన్నాడు ఎంతో వినయంగా.

వినచక్కటి సంభాషణ. చూడచక్కటి కదలిక గల మనిషి ఎక్కడి కెళ్ళినా విజయం సాధిస్తా డంటారు. అతని విన్నపం నా మనస్సును కరి గించింది.

మూడోరోజే ఇంట్లోదిగిపోయేరు వాళ్ళు. అమ్మాయిపేరు రేఖ. పేరుకు తగినట్లే చంద్రరే ఖలాగ కళకళ్ళాడుతోంది. నాకు కాఫీ-టిఫినూ ఆ పూట వాళ్ళింట్లోనే... శని, ఆదివారాలు శలవు రోజుల్లో కూడా వాళ్ళ గది తలుపులు వేసేసేవుండేవి. ఇంట్లో, ఇద్దరూ ఉన్నంత సేపూ, నవ్వులూ, కేరింతలూ... ఏమాత్రం ఖాళీ దొరికినా, బయటికెళ్ళి, ఎక్కడో, ఏదోటి తినేసి రావడం, వాళ్ళకలవాటు.

ఇంట్లో నేను తప్ప యింకెవరూ లేకపో వడం కూడా వాళ్ళ స్వేచ్ఛకు మరింత ఊతం యిచ్చినట్లుయింది. నాకు ఒకే ఒక్క కూతురు. మేరేజ్ చేసేశాను. రాజమండ్రిలో వుంటు న్నారు వాళ్ళు. ఇన్నాళ్ళుగా ఒంటరిగా ఆ ఇంట్లో గడుపుతున్న నాకు తోడుంటే ఎలా వుంటుందో అర్థమౌతోందిప్పుడు.

స్వేచ్ఛా విహంగాలంటే యిటువంటి చక్కటి జంటను చూసేకే అనుకుంటారు. మర టువంటి జంటకేమయింది? భార్యాభర్తల మధ్య ఏదో తీవ్రమైన సమస్య వస్తేనే తప్ప, అలా పోట్లాడుకోలేరెవ్వరూ...

వయస్సులో వున్న జంటకు 'దుడుకు'దనం హెచ్చుగా వుండటం సహజం. ఆవేశంపాలు కూడా ఎక్కువే వుంటుంది. సహనం మాత్రం చాలా తక్కు వుంటుంది. అయితే ఏ పరిస్థితుల్లోనూ సహనం కోల్పోని మనిషే, ఏ సమస్యనైనా యిట్టే నెట్టుకుపో తాడు.


ఆ అమ్మాయి 'రేఖ'కు చక్కటి అందాన్నిచ్చేడా భగవంతుడు. కాని తొందరో ఏమో, సహనం యివ్వటం మరిచిపోయేడు. ఓసారి వాళ్ళిద్దర్నీ కూర్చోపెట్టి, 'కౌన్సిలింగ్' చేయాలన్పించింది.

''మా సమస్య పెద్దదేం కాదార్!...చిన్న విష యానికే పెద్ద రాద్ధాంతం చేస్తోంది. అసలేం జరి గిందంటే?....'' అంటూ తమకీచులాటకు గల కార ణాన్ని చెప్పి, నావంకనోసారి చూసేడు నరేంద్ర.

కట్నం దగ్గరో- కానుకల దగ్గరో వచ్చిన సమస్య కాదది. అబ్బాయి అభిరుచులు అమ్మాయికీ, అమ్మాయి అభిరుచులు అబ్బాయికీ నచ్చని సమస్య కూడ కాదు. మరి?? నాకు తెల్సినంత వరకూ అబ్బాయివేపు వాళ్ళుగాని, అమ్మాయి తరపువాళ్ళు గాని, ఎవ్వరూ రాలేదు. వాళ్ళ సరదాలనీ, సంబరా లనీ ఒక పూర్తి రాత్రంతా తినేసిన ఆ సమస్య చాల చిన్నదే...

నా ఆలోచనల్ని భగ్నం చేస్తూ ఫోన్ రింగ యింది. ఒక్క నిముషం! అంటు ఫోనందుకు న్నాను. రాజమండ్రిలోవుంటున్న మా అమ్మాయి 'జయంతి' నుంచి ఫోను. ఓ అయిదు నిముషాల పాటు ఏకధాటిగా మాట్లాడింది జయంతి. మధ్య మధ్యలో వెక్కిళ్ళు. బేక్‌గ్రౌండులోపడి వాళ్ళ ఏడు పులు వినిపిస్తున్నాయి. భర్తను వదిలిపెట్టి, పిల్లల్ని వెంటబెట్టుకుని ఏకంగా యింటికొచ్చేస్తోంది జయంతి.

భర్తాపిల్లల్తో హాయిగ గడపాల్సిన అమ్మాయి,




యిలా అర్ధాంతరంగ వచ్చేయ్యడం ఏవిటో అర్థంకా లేదు నాకు. వచ్చేక వివరాలు ఎలాగూ తెలుస్తాయి కదా! అంతలోనే మెరుపులాంటి ఆలోచన వచ్చింది.

ఈ కొత్త జంటకొచ్చిన సమస్యను జయంతినే పరిష్కరించమంటే?? అప్పటికేదో చెప్పి, కౌన్సి లింగును మరో రోజుకు వాయిదా వేసేసేను. అయితే ఓ షరతు పెట్టేను. కౌన్సిలింగు అయ్యేవ రకూ యిద్దరూ కీచులాడుకోకూడు. కేకలు వేయకూ డదు. ప్రశాంతంగా నిద్రపోవాలి. నన్ను నిద్రపోని వ్వాలి. వాళ్ళ వలన నాకేమాత్రం నిద్రా భంగం కలి గినా వాళ్ళు ఆ క్షణమే యింటిని ఖాళీ చేసేసి వెళ్ళాలి. ఇదీ షరతు.

మరో మాట అనకుండా ఒప్పుకున్నారు వాళ్ళి ద్దరూ...

***

ఆ రాత్రి...

నేనూ, మా అమ్మాయి జయంతి భోజనాల దగ్గర కూర్చున్నాం.

''నీ సమస్య అర్థమైందమ్మా! నువ్వేమంటావ్ నాన్నా? అని కదూ అడిగేవు. నీకు జవాబివ్వబోయే ముందు నీకు ఓ కథలాంటి జీవితం గురించి చెబు తాను. పూర్తయ్యాక ఎదురయ్యే ప్రశ్నకు నువ్వే జవా బివాలి.'' అన్నాను. అలాగే నంటూ తలూపింది జయంతి.


గత కొద్దిరోజులుగ, యింట్లో అద్దెకుంటున్న ఆ జంట గురించి చెప్పడం మొదలు పెట్టేను.

''ఆ జంటలోని అబ్బాయి, అమ్మాయి యిద్దరూ బాగా చదువుకున్నవాళ్ళు. వాళ్ళది పెద్దలు చూసిన, చేసిన పెళ్ళికాదు. ప్రేమవివాహం. ఎంతో సర దాగా, ఆనందంగ వండేవాళ్ళు. అయితే ఈమధ్యనే వాళ్ళ మధ్యనో చిక్కు వచ్చింది.'' చెప్పడం ఆపి జయంతి వంక చూసేను.

''చెప్పండి నాన్నా! వింటున్నాను.'' అంది జయంతి.

''ఆరోజు ఆఫీసు నుంచి కాస్త ఆలశ్యంగ వస్తూనే, భార్య చూడకుండా ముఖం చాటేసుకుని బాత్‌రూంలో దూరేడు. లోపలికెళ్ళేక ఒకటే వాంతులు. దాదాపుగా ఓ గంటసేపు బాత్ రూంలోనే వుండి, యివతలకు వచ్చీరాగానే నిలదీ సిందా అమ్మాయి. తానుకాస్తంత 'మందు' త్రాగిన మాట నిజమేనని, ఆఫీసులో ఎవరో పెద్దాయన రిటైర్మెంట్ ఫంక్షన్‌కు అందరికీ 'హాట్ డ్రింక్స్' యిచ్చేరని, తాగకపోతే బావుండదని, చాల తక్కువే తాగానని బాధపడుతూ చెప్పేడు. చేసిన తప్పు కప్పిపుచ్చుకుందుకు అబద్ధమాడుతున్నావని నిలదీ సింది అమ్మాయి. చాలసేపు వాళ్ళిద్దరి మధ్య వాగ్వాదం - కీచులాట... అతన్ని పట్టుకుని, రక్కింది, కొట్టింది, ఆనక ఏడ్చి. తన కన్నవారింటికి పంపెయ్యమంటూ గోలపెడుతోందిప్పుడు. పాపం ఆ కుర్రాడు, జీవితంలో యిక ముందెప్పుడూ తాగ నని ప్రమాణం చేసినా ఆ అమ్మాయి మనసు కరగ

# పిరమిడ్స్ ప్రపంచవింత కాదట!



ప్రపంచమంతా గ్లోబలైజేషన్ వైపు పరుగులు తీస్తున్నారు. దీనికనుగుణంగా తమ అభిప్రాయాలను, అభిరుచులను మార్చుకుంటున్నారు. ఈ నేపథ్యంలో పిరమిడ్స్‌ను ప్రపంచ వింత అనడం ఏమిటి? అంటూ కొట్టిపారేస్తున్నారు. దీని మీద ఇటీవల నిర్వహించిన అభిప్రాయ సేకరణలో చాలా మంది దీనినే సమర్థించారు. కానీ...పిరమిడ్స్ వున్న ఈజిప్షియన్లు, సంప్రదాయవాదులు మాత్రం దీనిని అంగీకరించడంలేదు. పిరమిడ్స్ పరిరక్షణ కోసమంటూ వింతల్లోంచి వీటిని తొలగించడం ఎంత మాత్రం సమంజసం కాదని అంటున్నారు. ప్రపంచ వింతలంటే ప్రజల హృదయాలలో ఒక స్థిరమైన అభిప్రాయముందని, వాటిల్లోంచి పిరమిడ్స్‌ను తొలగించినంతమాత్రాన ప్రజల అభిప్రాయం ఏమాత్రం మారదని వారి వాదన. ఈ వాదోపవాదాలపై అభిప్రాయాలను సేకరణ నిర్వహణ కర్త తాయ్.బి.వేరింగ్ మాట్లాడుతూ, ఆధునిక పరిస్థితులకనుగుణంగానే దీనిని నిర్వహించడం జరిగిందే తప్ప కించపరిచే ఉద్దేశం ఏమాత్రం లేదని స్పష్టం చేస్తున్నారు.

లేదు.. ఆ నిముషం నుంచే ఎడమొగం-పెడమొగం. తొందరపడి బంగారంలాంటి భర్తను విడిచి వెళ్ళిపోతుందేమోననే నా దిగులు.''

చెప్పడం ఆపి జయంతి ముఖంలోకి చూసేను.

''ఆ జంట తిరిగి మామూలుగా, కలిసిపోయి, హాయిగ వుండాలంటే ఏంచేయాలో బాగా ఆలోచించి చెప్పు!'' అన్నాను. కళ్ళు మూసుకుంది జయంతి. ఆనక కళ్ళుతెరచింది.

''ఇదేం పెద్ద సమస్య కానేకాదు నాన్నా! ఆ అమ్మాయి అంత యిదిగా పట్టుపట్టిందీ అంటే?..భర్తను ఎంత గాఢంగా ప్రేమిస్తున్నదో ఆరాధిస్తున్నదో తెలిసిపోతోంది. భర్తను పిచ్చిగా ప్రేమించే ఏభార్య అయినా, తన యిష్టప్రకారం ఆ భర్త నడుచుకోవాలని కోరుతుంది. ఇప్పుడా అబ్బాయి తన నిజాయితీ నిరూపించుకోవాలి.'' ఆగింది జయంతి.

''ఎలా నిరూపించుకోవాలి చెప్పు?'' అన్నాను మళ్ళా.

''వాళ్ళ ఆఫీసువాళ్ళతో ఆ అమ్మాయికి నచ్చ చెప్పించాలి. తమ బలవంతం వల్లే ఆతను కాస్త పుచ్చుకున్నాడని. అతను చాలమంచివాడని, పొరపాటు తమదేనని చెప్తేచాలు. అప్పుడా అమ్మాయిలో మార్పురావడానికి ఆస్కారం వుంది. భర్తను తొందరపడి ఏవేవో అన్నందుకు పశ్చాత్తాప పడుతుంది.'' చెప్పడం ఆపేసింది జయంతి.

''వెరీగుడ్! వండర్‌ఫుల్! అమ్మా జయంతీ..చాల చక్కగా చెప్పేవు.'' చప్పట్లు కొట్టి అభినందించేను.

''అయితే యిక్కడ నాదో చిన్న సందేహం!'' అన్నాను. ''అడగండి'' అంది జయంతి.

''ఆ జంట సమస్యను అంత సులువుగా పరిష్కరించిన దానివి, మరి నీ సమస్యనెందుకు పరిష్కరించుకోలేకపోతున్నావు? అంటే.. నీ ప్రాబ్లెమ్ అంతకన్నా పెద్దదా??'' క్రీగంట గమనిస్తూ అన్నాను. ఖంగుతిన్నట్టు ముఖం పెట్టింది జయంతి.

''అవునుతల్లీ!... నీది వాళ్ళలాగ ప్రేమపెళ్ళి కాదు. అన్నివిధాలుగ పరిశీలించేకనే ఉత్తముడైన అతనికిచ్చి నీపెళ్ళి జరిపించేను. అల్లుడు 'దీపక్' చాల మంచివాడు. పాపం! అతన్ని పట్టుకుని ఎవరో నీకిష్టంలేని, నీ పక్కింటి అమ్మాయితో నవ్వుతూ మాటాడేడని అతన్ని నిందించడమే గాకుండా అక్రమసంబంధం అంటగడతావా? అది ఎంత పాపపాటు? ఆలోచించమ్మా!

మనం మానవ సమాజంలో బ్రతుకుతున్నాం. మృగసమాజంలో కాదు. వివిధ మనస్తత్వాలుగల స్త్రీ, పురుషులు మనకు నిత్యం తారసపడతారు. కొందరు మనం యిష్టపడే 'జాబితా'లో వుంటారు. మరికొందరు మనం ద్వేషించే వరసలో వుంటారు. అలాగని మనది అనుకున్న జీవితాన్ని పాడుచేసుకుని, మన మనిషి అనుకున్న జీవితభాగస్వామిని విడిచిపెట్టి, మూడుముళ్ళ అనుబంధాన్ని ఒక్క మాటతో, తిరస్కారంతో వచ్చెయయ్యడం నీకు మంచిదనిపిస్తోందా?'' ఆగేను కాస్సేపు.

ఏదో మాట్లాడబోయింది జయంతి.

''నువ్వేం చెబుతావో నాకు తెలుసు. సమస్యా మనదే.. మనవే సృష్టించుకుంటున్నాం. దానిని పరిష్కరించుకోవడానిక్కూడా మనవే తలకొట్టుకుంటున్నాం. జీవితం కొందరిని మారిస్తే, మరి కొందరు జీవితాన్నే మార్చేస్తారు. అలా వుంది నీ పరిస్థితి. నీకు శతృవునైనా ప్రేమించమని బైబిలు చెబుతోంది. ప్రేమతో సాధించలేనిదంటూ ఏమీ లేవీ ప్రపంచంలో...'' అన్నానో లేదో వీధి తలుపు వద్ద చప్పుడైంది.

''రేపటి వరకూ ఎందుకు మావయ్యగారూ?.. ఇదిగో యిప్పుడే వచ్చేసేను!'' అంటూ లోపలకొస్తున్న అల్లుడు 'దీపక్'ను చూసి, ఆనందంతో ఉక్కిరిబిక్కిరైంది నామనస్సు.

★